Andhra Jyothi Dt 27/02/14



మెట్రోరైలు ఎండీని సత్కరిస్తున్న ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి

# 'కొత్త ఆవిష్కరణలతో శాస్త్ర, సాంకేతిక రంగాన్ని శాసించాలి'

జగ్గంపేట (కాకినాడ), ఫిబ్రవరి **26:** యువ ఇంజనీర్లు తమ మేధోసంపత్తికి పదునుపెట్టి కొత్త ఆవిష్కరణలతో శాస్త్ర, సాంకేతిక రంగాన్ని శాసించే స్థాయికి ఎదగాలని మెట్రోరైలు ఎండీ ఎన్వీ ఎస్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఆదిత్య ఇంజనీరింగ్ విద్యార్థులు రూపొందించిన ఏటీవీ (ఆల్ టెర్రియల్ వెహికల్)ను పరిశీలించి అభినందించారు. టాటా మోటార్స్, ఎన్ఐటీ జంహెడ్ పూర్ సంయుక్తంగా నిర్వహించిన సాంకేతిక సదస్సులో దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టుగా ఏటీవీ ఎంపికకావడం శుభ పరిణామమన్నారు. దేశ వ్యాప్తంగా నిర్వహించిన సాంకేతిక సదస్సులో 14 ప్రాజెక్టులను ఎంపిక కాగా వాటిలో ఏటీవీ స్థానం సంపాదించడం విశేషమన్నారు.